జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 30 మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# ఎస్‌కేటీ గోల్డ్ అండ్ డైమండ్స్ స్టోర్ ను ప్రారంభించిన శ్రియ శరణ్

జూబ్లీహిల్స్, మార్చి 29(ప్రజాజ్యోతి) : నగరంలో విలా సవంతమైన ఆభరణాలకు కొత్త నిర్వచనాన్ని అందించేందుకు ఎస్‌కేటీ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ ప్రీమియం ఫ్లాగ్‌షిప్ 4వ స్టోర్‌ను జూబ్లీహిల్స్ లో సినీనటి శ్రియ శరణ్ ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఎస్‌కేటీ గోల్డ్ అండ్ డైమండ్స్ డైరెక్టర్లు దోసపాటి కార్తిక్, పోలిసెట్టి ప్రసాద్, కల్కి మరియు గంధే ఆకర్ష్ మాట్లాడుతూ, "ఆభరణం అనేది కేవలం అలంకారం మాత్రమే కాదు,





# ప్రజల ఆరోగ్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

## . ఇంద్రపురి రైల్వే కాలనీ పార్క్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్, మార్చి 29 (ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు-5 ఇంద్రపురి రైల్వే కాలనీ పార్క్‌లో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రార ంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని



# మహనీయులు సాధించిన ఫలాలు కాపాడుకోవాలి

- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ
- అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ
- మహనీయులను ఈ సమాజం ఎప్పటికీ మరువదు
- రిజర్వేషన్ ఫలాలు అందేలా ఎమ్మార్పీఎస్ ఉద్యమం



# సకల బలంబులు నీవే సర్వేశ్వర... అన్నమయ్య గాన ప్రవచనాలతో ఆధ్యాత్మిక వాతావరణం



బోయిన్‌పల్లి, మార్చి 29 (ప్రజా జ్యోతి): ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ స్వర్ణదామ నగర్‌లోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో "సకల బలంబులు నీవే సర్వేశ్వర" అన్నమ య్య గాన ప్రవచన కార్యక్రమాలు భక్తి పరవశంతో నిర్వహి ంచబ డ్డాయి.ఆలయ చైర్మన్ మణికొండ రాఘవేందర్ రావు మరియు ధర్మకర్తల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందించాలనే సంకల్పంతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయంలో ప్రతినెల



# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం

- టిడిపి సీనియర్ నాయకులు వెలుగ చంద్రశేఖర్
- వెంకట్ గాంధీ సీనియర్ నాయకులు
- సింగిడి మురళీధర్ రెడ్డి

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మర్రి నిరంజన్ రెడ్డి**

**నిరంజన్ రెడ్డి, శ్యామ్ ఆసుపత్రి సౌజన్యంతో హెల్త్ క్యాంప్**



**యాచారం, మార్చి 29 (ప్రజాజ్యోతి):** వయసు పైబడుతున్న ప్రతి ఒక్కరూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి పూర్తి వైద్య పరీక్షలు చేయించుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మన్ మరి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదిబట్ల డివిజన్‌లో మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో, శ్యామ్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. దాదాపు 200 మందికి ఉచిత వైద్య వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయడంతో పాటు నిపుణులైన వైద్య బృందం సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడారు. బీపీ షుగర్ ఇతర సాధారణ జబ్బుల సమస్యలతో బాధపడేవారు నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. నిత్యం వ్యాయామం చేయడం వల్ల మెరుగైన ఆరోగ్యం ఉంటుందని క్రమం తప్పకుండా వ్యాయామం అలవాటు చేసుకోవాలని చెప్పారు. ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. శిబిరంలో మర్రి నిరంజన్ రెడ్డి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య బృందం, మాజీ జెడ్పిటిసి భూపతిగల్లా మహిపాల్, మాజీ వైస్ చైర్మన్ కోరే కళమ్మ జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడ బిడ్డ వివాహానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి మార్చ్29 (ప్రజాజ్యోతి):**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చిల్కం గెల్లమ్మ పెద్ద కూతురు వివాహ సందర్భంగా వారికి పెళ్ళి కానుకగా గ్రామ హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ ముక్తాల నరసింహా గౌడ్ ఆదివారం నిరుపేద వివాహ నిమిత్తం తక్షణ సహాయంగా చీర సారేతో పాటు రూ.5వేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ తిక్కల వెంకటయ్య,వార్డు సభ్యులు తిక్కల జంగయ్య,మాజీ వార్డు సభ్యులు రంగారెడ్డి,శంకరయ్య,మీసాల శివ తదితరులు ఉన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం

**- గద్దె విజయ్ నేత మల్కాజిగిరి హడక్ కమిటీ సభ్యులు**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వనస్థలిపురం పనామా చౌరస్తా ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించినారు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు పార్టీ విధి విధానాలు సంక్షేమ పథకాలు గుర్తు చేసుకుంటూ స్మరించుకున్నారు ఈ సందర్భంగా గద్దె విజయ్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ, 44 ఏళ్లుగా తెలుగువారి ఆత్మగౌరవం కోసం కృషి చేస్తోందని అన్నారు పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలుచోట్ల జెండా ఆవిష్కరణలు, చేశారు వనస్థలిపురం లోని ఏరియా హాస్పిటల్ లో పాలు పండ్లు అందజేశారు బడుగు, బలహీనవర్గాల రాజకీయ, సామాజిక సాధికారత.ప్రజాస్వామ్య పరిరక్షణ మరియు తెలుగువారి ఆత్మగౌరవం.పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు భాగ్యలక్ష్మి దుబాయ్ రాజు గోవర్ధన్ ఆంజనేయులు పుల్లారెడ్డి నరేష్ చౌదరి శేఖర్ వెంకట్ కిరణ్ ప్రవీణ్ మల్లేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

## వెల్జాల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షునిగా తిరుమణి రాఘవేందర్ గౌడ్



**తలకొండపల్లి మార్చ్29 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ గౌడ సంఘం అధ్వర్యంలో ఆదివారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో వెల్జాల్ గ్రామ గౌడ్ సంఘం నాయకులు గ్రామ అధ్యక్షుడుగా తిరుమని రాఘవేందర్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ గౌడ్ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన తిరుమని రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ..నాపై పూర్తి విశ్వాసంతో వెల్జాల్ గ్రామ గౌడ కులస్తులు నన్ను ఏకగ్రీవంగా సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు గౌడ సంఘం అభివృద్ధి దిశగా కార్యక్రమాలను నిర్వహిస్తానని గౌడ కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ్ సంఘం నాయకులు యువకులు తదితరులు ఉన్నారు.

## దేవుని ఎర్రవల్లిలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

**- ప్రారంభోత్సవంలో పాల్గొన్న కౌన్సిలర్ మీనాక్షి సత్యనారాయణ**



**చేవెళ్ల మార్చి 29(ప్రజా జ్యోతి):** దేవుని ఎర్రవల్లి మూడో వార్డులో చాకలి శం కరయ్య నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఆదివారం స్థానిక కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులకు శుభాక ాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, మాణిక్య రెడ్డి, మాజీ సర్పంచ్ కంకంటి శ్యామలయ్య, విట్టల్ రెడ్డి, రాందాస్, సాలి శేఖర్, గోపాల్, చీర శ్రీనివాస్, కరికే రవి, సుభాష్, రామకృష్ణారెడ్డి, ఎదిరే రాములు, రామకృష్ణతో పాటు బీజేపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహనీయులు సాధించిన ఫలాలు కాపాడుకోవాలి

- **పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**
- **అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ**
- **మహనీయులను ఈ సమాజం ఎప్పటికీ మరువదు**
- **రిజర్వేషన్ ఫలాలు అందేలా ఎమ్మార్పీఎస్ ఉద్యమం**



**యాచారం, మార్చి 29 (ప్రజాజ్యోతి):** మహనీయులను సమాజం ఎప్పటికీ మరువ దని అలాంటి మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ అని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చెప్పారు. చౌదర్పల్లిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంద కృష్ణ మాదిగ, రిటైర్డ్ ఐఏఎస్ జాతీయ చైర్మన్ జేబీ రాజు పాల్గొని విగ్రహాలను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మందకృష్ణ మాట్లాడారు. ఏళ్లుగా పేదవాళ్లకు, మహిళలకు కుల వ్యవస్థ విద్యా అవకాశాలు లేకుండా చేసిందని చదువును దూరం చేసిన వ్యవస్థలో చదువుకుంటేనే సమాజంలో జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించవచ్చని అందరూ చదువుకోవాలి అందులో అట్టడుగు వర్గాల వారు చదువుకోవాలని చదువు ఆవశ్యకతను, స్ఫూర్తిని ఈ సమాజానికి అందించిన మహనీయులు జ్యోతిరావు పూలే దంపతులు అన్నారు. ప్రపంచంలో మేధావుల్లో అతి గొప్ప మేధావి ఎవరైనా ఉన్నారంటే అది కేవలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రమేనని ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ ను ప్రపంచ మేధావిగా గుర్తించిందని చెప్పారు. బాబు జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామి అయ్యారని, రాజ్యాంగానికి ఆమోద ముద్ర వేయించడంలో కీలకపాత్ర పోషించారని చెప్పారు. దళిత పేద వర్గాల వారికి రిజర్వేషన్లు అందుబాటులోకి రావాలని పోరాటాలు ఎన్నో చేశారని చెప్పారు. భారత భూమిపై ముగ్గురు మహనీయులు మేరు పర్వతమై నిలిచారన్నారు. అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్లు, బాబు జగ్జీవన్ రామ్ సాధించి పెట్టిన అమలు చేసిన రిజర్వేషన్లను ఈ దేశంలో ఉండే దళితులందరికీ చేరాలన్న ఆలోచనతోనే ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదలైందన్నారు. ఈ రాష్ట్రంలో ప్రధానంగా 59 షెడ్యూల్డ్ కులాలు ఉన్నాయనీ దేశంలో షెడ్యూల్డ్ కులాల సంఖ్య 1100 పైచిలుకు ఉన్నాయని ఈ కులాలకు న్యాయమైన వాట దక్కలేదని రుజువైనప్పుడు రిజర్వేషన్ల ఫలాలు అందరికీ దక్కాలన్న ఆలోచనతోనే ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదలైంది అన్నారు. ఎమ్మార్పీఎస్ తోనే పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం తెచ్చిందని చెప్పారు. ఎమ్మార్పీఎస్ తోనే పింఛన్లు పెంచామని ఇతర సామాజిక కార్యక్రమాలలో ఎమ్మార్పీఎస్ ముందు ఉండడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కేశముని రాజు, విగ్రహ దాతలు జుట్టు శ్రీశైలం, రిటైర్డ్ అధికారి సాయిలు ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చేవెళ్లలో టిడిపి ఆవిర్భావ వేడుకలు

**- జెండా ఆవిష్కరించిన మాజీ అధ్యక్షుడు బక్కని నర్సింలు**





**చేవెళ్ల మార్చి 29(ప్రజా జ్యోతి):**చేవెళ్ల పట్టణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు లంక రాములు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు, నియోజకవర్గ ఇన్‌చార్జి కాసుల సుభాన్ గౌడ్ హాజరై టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. నేటికీ టిడిపి పార్టీ ప్రజల గుండెల్లో నిలిచి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లికార్జున వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా బండి సిద్ధులు

### శాలువాతో సత్కరించిన విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్



**కూకట్ పల్లి, మార్చి 29 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ 33 బ్లాక్ శ్రీ మల్లికార్జున వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా బండి సిద్ధులు ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైన బండి సిద్ధులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బండి సిద్ధులు మాట్లాడుతూ మల్లికార్జున వెల్ఫేర్ అసోసియేషన్లో ఎలాంటి సమస్యలు ఉన్న త్వరితగతిన పూర్తిచేసేందుకు తన వంతు కృషి చేస్తారని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కాలనీ ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, జితేందర్, కిషన్ రావు, శంకర్, శ్రీనివాస సాగర్, రవి చారి, ప్రసాద్, మల్లికార్జున్, నారాయణ, నాగార్జున, విజయ్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అక్షరాస్యత బాట

### - చేవెళ్ల మండలంలో 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమాలు



**చేవెళ్ల మార్చి 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం ఆలూరు, నాంచేరి గ్రామాలలో 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమాలను నిర్వహించారు. చదువు రాని మహిళలను గుర్తించి వారికి అక్షరాస్యత కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఏపీఎం రవీందర్ తెలిపారు. గ్రామాల్లో ప్రత్యేకంగా వాలంటీర్లను ఏర్పాటు చేసి మహిళలకు పాఠాలు బోధిస్తూ అక్షరాస్యత పెంపుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు పరీక్షలను కూడా నిర్వహించి వారి నేర్పును అంచనా వేశారు. కార్యక్రమం సందర్భంగా మహిళలు ఉత్సాహంగా పాల్గొని చదువుపై ఆసక్తి చూపించారు. ఏపీఎం రవీందర్ మాట్లాడుతూ.. మహిళలు చదువుతో ముందుకు రావడం ద్వారా కుటుంబం, సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సర్పంచ్ భాగ్యమ్మ శేఖర్ గౌడ్, నాంచేరి సర్పంచ్ అశోక్, ఉప సర్పంచ్ పూర్ణచందర్, వార్డు సభ్యులు, నాంచేరి గ్రామ సంఘం అధ్యక్షురాలు సుమిత్ర, సీసీ, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## హూక్కా సెంటర్ల పై దాడులు నలుగురిని అదుపులోకి




**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి** వనస్థలిపురం పరిధిలోని గణేశ్ నగర్ ప్రసిద్ధి హాస్పిటల్ ప్రక్కన శనివారం నాడు రాత్రి 9 గంటలకు కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా, చట్ట విరుద్ధంగా హూక్క సెంటర్ నడుపుతున్నారు అని సమాచారం రాగా ఎస్ హెచ్ ఓ వనస్థలిపురం వారి ఆధ్వర్యంలో అట్టి హూక్క సెంటర్ పై రైడ్ చేయగా అట్టి హూక్క సెంటర్ నందు నలుగురు వ్యక్తులు ఉండి హూక్క త్రాగుతున్నారు,వారిని అదుపులో తీసుకొని విచారించగా వారి వివరాలు క్రింది విధంగా తెలిపినారు అనిల్ రెడ్డి విజయ్ కుమార్ అశోక్ రెడ్డి సాయి చరణ్ రెడ్డి, ,అని తెలిపినారు, హూక్క సెంటర్ నందు ఉన్న వస్తువులను సీస్ చేయడం జరిగింది అని అన్నారు . ఇట్టి విషయం పై ఎస్ హెచ్ ఓ వనస్థలిపురం కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నారు,

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం

- టిడిపి సీనియర్ నాయకులు వెలుగ చంద్రశేఖర్
- వెంకట్ గాంధీ సీనియర్ నాయకులు
- సింగిడి మురళీధర్ రెడ్డి



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వనస్థలిపురం పనామా చౌరస్తా ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించినారు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు పార్టీ విధి విధానాలు సంక్షేమ పథకాలు గుర్తు చేసుకుంటూ స్మరించుకున్నారు ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ, 44 ఏళ్లుగా తెలుగువారి ఆత్మగౌరవం కోసం కృషి చేస్తోందని అన్నారు పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలుచోట్ల జెండా ఆవిష్కరణలు, చేశారు వనస్థలిపురం లోని ఏరియా హాస్పిటల్ లో పాలు పండ్లు అందజేశారు బడుగు, బలహీనవర్గాల రాజకీయ, సామాజిక సాధికారత.ప్రజాస్వామ్య పరిరక్షణ మరియు తెలుగువారి ఆత్మగౌరవం. పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య నేతలు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు

## విదేశీ మద్యం గంజాయి డ్రగ్స్ వినియోగంపై

# ఉక్కు పాదం మోపుతాం

### పెద్ద అంబర్పేట్,హయత్ నగర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ జే.ధన్వంత్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి29(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర మద్యం మినహా ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకున్న మద్యం డిఫెన్స్ విదేశీ మద్యం గంజాయి డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని వాటిపై ఉక్కు పాదం మోపుతామని పెద్ద అంబర్పేట్, హయత్ నగర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జె.ధన్వంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఎలాంటి వేడుకలు నిర్వహించిన చర్యలు తప్పవని,ఎక్సైజ్ నిఘా బృందాలతో తనిఖీలు చేపడతామన్నారు. విదేశీ మద్యం గంజాయి డ్రగ్స్ పై స్పెషల్ ఫోకస్ పెడుతున్నామన్నారు. ఫంక్షన్ హాల్స్,బంకిట్ హాల్స్, రిసార్ట్స్, ఫామ్ హౌస్ లలో నిర్వహించే వేడుకల్లో డిఫెన్స్ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్(ఇతర రాష్ట్రాల మద్యం) విదేశీ మద్యం, గంజాయి,డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని,ఆ దిశగా అణువణువున తనిఖీలు చేపట్టడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఈ టీంలు నిర్వహించే వేడుకల్లో మద్యం వినియోగం అనుమతి తో పాటు తెలంగాణ రాష్ట్ర మద్యం మినహా ఇతర మద్యం వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫంక్షన్ హాల్, రిసార్ట్స్ నిర్వాహకులు ఈవెంట్ పర్మిట్ లేకుండా కార్యక్రమాలు నిర్వహించడం,ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చిన మద్యాన్ని ఈవెంట్స్ లో వినియోగించకుండా చూసుకోవలసిన బాధ్యత నిర్వాహకులదే అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఈవెంట్ నిర్వహిస్తే ఫంక్షన్ హాల్ ను బ్లాక్ లిస్టులో పెట్టి భవిష్యత్తులో ఈవెంట్ పర్మిట్ ఇవ్వడం జరగదన్నారు. వేడుకల్లో ఎక్సైజ్ టీంలు వినియోగించే మద్యంపై టెక్నాలజీ యాప్ లతో తనిఖీలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఎక్సైజ్ శాఖ నుంచి ఎస్ టి ఎఫ్ ( స్టేట్ టాస్క్ ఫోర్స్ ) రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ డిటిఎఫ్( సరూర్నగర్ జిల్లా టాస్క్ ఫోర్స్) హయత్ నగర్, పెద్ద అంబర్ పేట్ ఎక్సైజ్ టీంలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తాయని ఇన్స్పెక్టర్ బల్వంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్, పెద్ద అంబర్ పేట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐలు సరళ, నెక్కీరామ్,సిబ్బంది పాల్గొన్నారు.

## సకల బలంబులు నీవే సర్వేశ్వర... అన్నమయ్య గాన ప్రవచనాలతో ఆధ్యాత్మిక వాతావరణం







**బోయిన్‌పల్లి, మార్చి 29 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ స్వర్ణదామ నగర్‌లోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో "సకల బలంబులు నీవే సర్వేశ్వర" అన్నమయ్య గాన ప్రవచన కార్యక్రమాలు భక్తి పరవశంతో నిర్వహించబడ్డాయి. ఆలయ చైర్మన్ మణికొండ రాఘవేందర్ రావు మరియు ధర్మకర్తల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందించాలనే సంకల్పంతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయంలో ప్రతినెల స్థానిక భక్తుల సహకారంతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గాంధారి ప్రభాకర్ మాట్లాడుతూ, నేటి సమాజంలో ఆధ్యాత్మికత తగ్గిపోతున్న నేపథ్యంలో భక్తి భావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. అలాగే గల్ఫ్ దేశాల్లో యుద్ధ పరిస్థితులు సద్దుమణగాలని శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అన్నమయ్య పవన్ మాట్లాడుతూ, మే 7న హైదరాబాద్‌లో అన్నమాచార్య సంగీత నృత్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో 10 వేల మంది భక్తులతో "సకల బలంబులు నీవే సర్వేశ్వర" హరి సంకీర్తనార్చన, "భజ గోవిందం భగవన్నామ" కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అన్నమయ్య పవన్ మరియు వారి బృందాన్ని ఆలయ కమి టీ సభ్యులు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధారి సుజాత ప్రభాకర్, రాజేశ్వరి, వెంకట సురేష్, ఆలయ కమిటీ సభ్యులు, స్వర్ణదామ నగర్ కాల నీవాసులు తదితరులు పె ద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ మద్యం, డ్రగ్స్‌పై కఠిన చర్యలు తప్పవు

**- చేవెళ్ల ఎక్సైజ్ సీఐ శ్రీలత హెచ్చరిక**

**- చేవెళ్లలో అక్రమ మద్యం, డ్రగ్స్‌పై ఎక్సైజ్ దాడులు.. పలువురుపై కేసు నమోదు**

**చేవెళ్ల మార్చి 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం, డ్రగ్స్ కార్యకలాపాలపై ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం మోపింది. ఫార్మ్‌హౌస్‌లలో అనుమతి లేకుండా మద్యం సేవించడం, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్ డి పి ఎల్), ఐఎం ఎల్ అక్రమ రవాణా, మాదక ద్రవ్యాల వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి శ్రీలత తెలిపారు. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో చెవెళ్ల పరిధిలోని పలు ఫామ్ హౌస్ లలో అక్రమంగా మద్యం సేవించడం, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అక్రమ నిల్వలు, నిషేధిత డ్రగ్స్ వినియోగం వెలుగులోకి వచ్చినట్లు వెల్లడించారు. ఈ ఘటనలకు సంబంధించి పలువురిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. ఇప్పటికే కొన్ని కేసుల్లో నిందితులపై బైండోవర్ చర్యలు తీసుకున్నట్లు పేర్కొంటూ, భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు.




ఈవెంట్ పర్మిట్ లేకుండా ఫార్మ్‌హౌస్‌లు లేదా ఇతర ప్రదేశాల్లో మద్యం సేవించడం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల నుంచి గోవా, హర్యానా వంటి ప్రాంతాల నుంచి అక్రమంగా మద్యం తరలించడం, ఆర్మీ లిక్కర్, ఎయిర్‌పోర్ట్ డ్యూటీ ఫ్రీ లిక్కర్ నిల్వ, విక్రయం, వినియోగం చట్ట విరుద్ధమని తెలిపారు. అక్రమ మద్యం రవాణా, నిల్వ, విక్రయం, డ్రగ్స్ వినియోగం వంటి నేరాలపై కఠినంగా వ్యవహరిస్తామని, ఇటువంటి కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని ఎక్సైజ్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**. ఇంద్రపురి రైల్వే కాలనీ పార్క్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్**



**కంటోన్మెంట్, మార్చి 29 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు-5 ఇంద్రపురి రైల్వే కాలనీ పార్క్‌లో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో ప్రజలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం కాలనీలు, బస్తీలలోని పార్కుల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ సదుపాయాలను వినియోగించుకుని ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ సాల్మన్, కోశాధికారి సుఖ్ ధామ్, చంద్రశేఖర్, నాయకులు పెద్దాల నరసింహ, నాగేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# బోయిన్ పల్లి హెచ్ ఏ ఎల్ పార్కులో ఉచిత హోమియోపతి వైద్య శిబిరం




**బోయిన్ పల్లి, మార్చి 29. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 262వ డివిజన్ పరిధిలోని హెచ్ ఏ ఎల్ పార్కు గేటు ముందు శ్రీ విజయ హోమియోపతి క్లినిక్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఉచిత హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ శ్రీ ముద్దం నరసింహ యాదవ్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్కులో వాకర్స్‌కు, స్థానిక ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు, జనరల్ హెల్త్ చెకప్ నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. డాక్టర్ యశ్వంతి నల్లా (బి.హెచ్.ఎం.ఎస్.) ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ఇలాంటి శిబిరాలను ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం హెచ్ ఏ ఎల్ పార్కులో ఉన్న సమస్యలు --- ఓపెన్ జిమ్ పరికరాల మరమ్మతులు, బాత్రూమ్ సదుపాయాల మెరుగుదల వంటి అంశాలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిశీలించి, ఉన్నతాధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం చేయించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామదారులు, స్థానిక నాయకులు అశోక్, భరత్, రాజ్ కుమార్, శివారెడ్డి, హరిబాబు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ల రాజు, మల్లేష్ యాదవ్, బుర్రి యాదగిరి, పోచయ్య, దేవేందర్, శ్యాంసుందర్, మోహన్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



# బోయిన్‌పల్లి బాపూజీ నగర్‌లో మహావీర్ జయంతి సందర్భంగా అన్నదానం






**బోయిన్‌పల్లి, మార్చి 29 (ప్రజా జ్యోతి):** మహావీర్ జయంతి సందర్భంగా బోయిన్‌పల్లి బాపూజీ నగర్‌లోని దేవి నల్ల పోచమ్మ ఆలయం వద్ద ఆదివారం సికింద్రాబాద్ సోజడ్ జైన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జైన్ పెద్దల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, మహావీర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. సమాజంలో సేవాభావం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రాహుల్ లోద, కార్యదర్శి విజయ్ బోర, చైర్మన్ వికాస్ కటరియా, వైస్ ప్రెసిడెంట్ హాడ్స్ లోద, ధర్మేందర్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టల ఆదివారం ర్యాలీ

**. జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన సర్వే సత్యనారాయణ, డా. పిడమర్తి రవి**




**కంటోన్మెంట్, మార్చి 29 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలో మట్టల ఆదివారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్యాంసన్ రాజు ఆధ్వర్యంలో భారీ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. రసూల్‌పూర, అన్నానగర్ ప్రాంతాల్లో ప్లకార్డులు చేతబట్టి పాస్టర్లు, క్రైస్తవులు నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా. పిడమర్తి రవి, శ్యాంసన్ రాజు మాట్లాడుతూ, గుడ్ ఫ్రైడేకు ముందు యేసుక్రీస్తు ఎరుసలేము నగరానికి వచ్చిన రోజును మట్టల ఆదివారం గా జరుపుకోవడం ఆనందదాయకమని తెలిపారు. ప్రపంచంలో అన్ని మతాలవారు సమానమని, పరస్పరం గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మట్టల ఆదివారం క్రైస్తవులకు పవిత్రమైన రోజు కాగా, ఈ రోజు యేసు నామాన్ని స్మరిస్తూ కీర్తనలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిషప్ ఏలీషా, బిషప్ ఎన్.ఎస్ రావు, ప్రవీణ్ కుమార్, యేసు రత్నం, పాస్టర్లు, క్రైస్తవులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## యువభారత్ రన్ లో ఎన్. రామ చందర్ రావుతో ఎలిమినేటి నరసింహారెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి29(ప్రజాజ్యోతి)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆదివారం రోజు హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజా వద్ద నిర్వహించిన యువభారత్ రన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ను ఎలిమినేటి నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని తుర్కయంజాల్ మున్సిపాలిటీలో బిజెపి పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషి గురించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి కొద్దిసేపు ఆయనతో ముచ్చటించడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ తో పేదలకు చేయూత

- చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్

- 65 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**చేవెళ్ల, మార్చి 29(ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం పేదలకు ఎంతో చేయూతగా నిలుస్తుందని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ తెలిపారు. ఆదివారం ఆయన లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో మంజూరైన ఈ చెక్కులను చేవెళ్ల, శంకర్‌పల్లి, నవాబ్‌పేట్, మొయినాబాద్, షాబాద్ మండలాలకు చెందిన 65 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని అన్నారు. ప్రతి సంవత్సరం వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఈ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందుతున్నదని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య ఖర్చుల కోసం సిఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా, యువ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు

## వేసవిలో నీటి సమస్యలపై వేగంగా స్పందించిన కౌన్సిలర్

### అజీజ్ నగర్ 8వ వార్డులో బోర్ మరమ్మత్తులు పూర్తి

### ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు మంచే శంకరయ్య



**మొయినాబాద్, మార్చి 29 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్ నగర్ 8వ వార్డులో వేసవి కాలంలో తలెత్తే తాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని కౌన్సిలర్ మంచే శంకరయ్య ముందస్తుగా చర్యలు చేపట్టారు. ప్రాంతంలో పనిచేయకుండా ఉన్న బోర్‌ను గుర్తించి, వెంటనే మరమ్మత్తులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. వేసవిలో నీటి కొరత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. బోర్ మరమ్మత్తులు పూర్తవడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించడం ద్వారా ప్రజలకు నిత్యావసర సేవలు అందించడమే తమ లక్ష్యమని మంచే శంకరయ్య పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా వార్డులో ఉన్న ఇతర సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రజాప్రతినిధులు చురుకుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు,

## ఎస్కేటీ గోల్డ్ అండ్ డైమండ్స్ స్టోర్ ను ప్రారంభించిన శ్రియ శరణ్

**జూబ్లీహిల్స్, మార్చి 29(ప్రజాజ్యోతి) :** నగరంలో విలాసవంతమైన ఆభరణాలకు కొత్త నిర్వచనాన్ని అందించేందుకు ఎస్కేటీ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ ప్రీమియం ఫ్లాగ్‌షిప్ 4వ స్టోర్‌ను జూబ్లీహిల్స్ లో సినీనటి శ్రియ శరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్కేటీ గోల్డ్ అండ్ డైమండ్స్ డైరెక్టర్లు దోసపాటి కార్తిక్, పోలిసెట్టి ప్రసాద్, కల్కి మరియు గంధే ఆకర్ష్ మాట్లాడుతూ, "ఆభరణం అనేది కేవలం అలంకారం మాత్రమే కాదు, అది ఒక భావోద్వేగం. ఈ అద్భుతమైన ప్రారంభంలో భాగం కావడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఎస్కేటీ అందిస్తున్న నైపుణ్యం, డిజైన్ ఎలిగెన్స్ నిజంగా ఆకట్టుకుంటున్నాయి" అని తెలిపారు. ప్రతి కస్టమర్ యొక్క విశ్వసనీయత, నాణ్యత, అందం ప్రతిబింబించే ఆభరణాలను అందించడం ద్వారా ప్రతి ఇంటి పేరు కావాలని మా దృష్టి అన్నారు. ఎస్కేటీ గోల్డ్ అండ్ డైమండ్స్ వినియోగదారులకు లగ్జరీ జ్యువెలరీ షాపింగ్‌కు అద్భుతమైన గమ్యస్థానంగా నిలుస్తోందన్నారు. సంప్రదాయం మరియు ఆధునికత కలయికతో రూపొందించిన



బంగారం, వజ్రాలు, వెడ్డింగ్ మరియు డిజైనర్ కలెక్షన్లతో ఈ షోరూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందన్నారు. ప్రారంభ వేడుక సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు కూడా అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు.

## కొండిగారి రాములు సేవలు చిరస్మరణీయం

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి
- కొండిగారి రాములు సంతాప సభకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ



**చేవెళ్ల, మార్చి 29(ప్రజా జ్యోతి):** కార్మికులు, కర్షకులు, రైతుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన కొండిగారి రాములు సేవలు చిరస్మరణీయమని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామస్వామి పేర్కొన్నారు. కొండిగారి రాములు సంతాప సభకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని భూపోరాట కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామస్వామి పార్టీ శ్రేణులతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. సామాన్య ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నిజాయితీ గల నాయకుడు కొండిగారి రాములు అని కొనియాడారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచి, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశారని తెలిపారు. అసెంబ్లీలో ప్రజల గొంతుకగా నిలిచి పేదల సమస్యలను ధైర్యంగా ప్రస్తావించిన అరుదైన నాయకుడని గుర్తుచేశారు. ఇండ్లు లేని నిరుపేదల కోసం భూ పోరాటాలు నిర్వహించి, ఎంతోమందికి ఇళ్ల పట్టాలు అందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. భూమిలేని పేదలకు వేలాది ఎకరాల భూమిని పంపిణీ చేయడంలో చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని చెప్పారు. పేదల పక్షాన నిలిచి వారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికి నిరంతరం శ్రమించిన నాయకుడని పేర్కొన్నారు. ఈ నెల 31న ఇబ్రహీంపట్నం భరత్ గార్డెన్లో నిర్వహించనున్న కొండిగారి రాములు సంతాప సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు, కార్మికులు, కర్షకులకు పిలుపునిచ్చారు. ఈ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కోణంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో బాబురావు, పెంటయ్య, యాదయ్య, వెంకటమ్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ ది

### తెలంగాణ తెలుగు యువత మాజీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 29 (ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గం లోని లెక్చరర్స్ కాలనీ, హయత్ నగర్, హైకోర్టు కాలనీ డివిజన్లలో ఆదివారం తెలంగాణ తెలుగు యువత మాజీ అధికార ప్రతినిధి, మల్కాజ్గిరి పార్లమెంటు నియోజక వర్గం హడక్ కమిటీ సభ్యులు సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి జెండా ఆవిష్కరణ సంబరాలలో సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక డివిజన్ల అధ్యక్షులు, నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచి ఘనంగా ఆవిర్భావ దినోత్సవ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు మార్చి 29 1982 వ సంవత్సరంలో హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలుగుదేశం పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లో అధికారాన్ని నెలకొల్పి తెలుగు ప్రజల ఆత్మగౌరవాణి చాటిచెప్పి అణగారిన కులాలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించి చదువుకున్నటువంటి యువత సమాజ సేవలో పాల్గొనాలని 60 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్లు, ఆడవారికి ఆస్తిలో సమాన హక్కు రెండు రూపాయలకు కిలో బియ్యం తెలంగాణ ప్రాంతంలో ప్రజలను పట్టిపీడిస్తున్న పటేల్ పట్వారి వ్యవస్థ కూకటి వేళ్ళతో పెకిలించి



ప్రభుత్వ సేవలు ప్రజలకు దగ్గర చేసే విధంగా మండల వ్యవస్థను తీసుకురావడం ఇంకా ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాల తో పాటు తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నటువంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు హైటెక్ సిటీ, ఔటర్ రింగ్, ఎయిర్పోర్ట్ ఎన్నో మౌలిక వసతులు కల్పించి తెలంగాణ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు మరాఠి బిక్షపతి ,మనసురాబాద్ అధ్యక్షులు దుర్గం మల్లేష్ యాదవ్ , ఎల్బీనగర్ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కాటిపాక ప్రవీణ్ కుమార్, జనగ మహేశీదర్ నందమూరి శ్రీనివాస్ చౌదరి ,జై భరత్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్ ,అశోక్ కరణ్ చౌదరి, నరసింహ యాదవ్ ,కుమార్ యాదవ్ ,మోహన్ గౌడ్ ,జనార్ధన్ గుప్తా ,విజయ్ గౌడ్ , శివ నాయక్ జరిగే అర్జున్ , సాహిత్ కొమెర్ల, రంజిత్ , శివా నాయక్, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మానవత్వం చాటుకున్న జిఎస్ సేవా సమితి చైర్మన్ గ్యారాల

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 29 (ప్రజాజ్యోతి)** ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తూ సమాజ సేవలో ముందడుగు వేస్తున్న జిఎస్ సేవా సమితి చైర్మన్, తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ మరో మారు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం జిహెచ్ఎంసి నాగోల్ సర్కిల్ పరిధిలోని కుంట్లూరు రాజీవ్ గృహకల్ప కు చెందిన అండాలు అనే మహిళ కంటి వ్యాధితో బాధపడుతుంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన చికిత్స చేయించుకోలేని దీనస్థితిలో కొట్టుమిట్టాడుతుంది. ఈ విషయం జిఎస్ సేవా సమితి సభ్యులు చైర్మన్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకు వెళ్లడంతో చలించి పోయిన ఆయన బాధితురాలికి సాయం అందించేందుకు ముందుకు వచ్చి ఆమెతో ఫోన్లో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండాలు కంటి చికిత్సకు అయ్యే పూర్తి ఖర్చును జిఎస్ సేవా సంస్థ భరిస్తుందని, ఈ సాయం ఆమె కుటుంబానికి కొంత ఉపశమనం కలిగిస్తుందని ఆయన అన్నారు. కంటి వ్యాధితో బాధపడుతున్న మహిళకు సాయం అందించేందుకు ముందుకు వచ్చిన జిఎస్ సేవాసమితి చైర్మన్, తాజా మాజీ కౌన్సిలర్ గారాల శ్రీనివాస్ గౌడ్ ను స్థానికులు అభినందించారు.



# హిమాయత్ నగర్‌లో బయో మాస్ పెల్లెట్ వుడ్ గ్యాసిఫయర్ ప్రారంభం

- జీకే ఎంఆర్ ఫౌండేషన్ యువకుల వినూత్న ఆవిష్కరణకు ప్రశంసలు
- ఎల్పీజీ కొరతకు ప్రత్యామ్నాయంగా గ్యాసిఫయర్ వినియోగం
- వ్యవసాయ వ్యర్థాలతో ఇంధనం పర్యావరణానికి మేలు
- స్థానిక హోటళ్లలో గ్యాసిఫయర్ వినియోగానికి ఆసక్తి పెరుగుతోంది



**మొయినాబాద్, మార్చి 29 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్‌లో జీకే ఎంఆర్ ఫౌండేషన్ యువకులు రూపొందించిన బయో మాస్ పెల్లెట్ వుడ్ గ్యాసిఫయర్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ గ్యాసిఫయర్‌ను స్థానిక హోటల్ నిర్వాహకులకు అందజేయగా, వారు దీనిపై సానుకూలంగా స్పందించారు. వినియోగం సులభంగా ఉండటంతో పాటు ఖర్చు తక్కువగా ఉండటం వల్ల మరింత ఉత్పత్తి చేయాలని కోరుతున్నారు. ఈ గ్యాసిఫయర్‌లో ప్రైమరీ ఫైర్, సెకండరీ ఫైర్ అనే రెండు రకాల మంటలు ఉండటం ప్రత్యేకత. మొదట ప్రైమరీ ఫైర్ సమయంలో కొంత పొగ వస్తుంది. అయితే సెకండరీ ఫైర్ ప్రారంభమైన తర్వాత పొగ పూర్తిగా తగ్గిపోతుంది. ప్రైమరీ ఫైర్‌లో ఏర్పడే కార్బన్ పార్టికల్స్, హైడ్రోజన్, మీథేన్ వంటి వాయువులు కూడా కాలి సెకండరీ మంట ఏర్పడుతుంది. దీని వల్ల పర్యావరణ కాలుష్యం గణనీయంగా తగ్గుతుంది. దేశంలో ప్రతి సంవత్సరం భారీగా లభించే వ్యవసాయ వ్యర్థాలు --- వరి గడ్డి, జొన్న, మక్క, చెరుకు సొప్పలు, పండ్ల మరియు కూరగాయల తొక్కలు -- ఇవన్నీ ఈ గ్యాసిఫయర్‌కు ఇంధనంగా ఉపయోగపడతాయి. ప్రస్తుతం 50 కోట్ల టన్నుల వరకు అందుబాటులో ఉన్న ఈ వ్యర్థాలను వినియోగించడం ద్వారా ఇంధన సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రస్తుతం యుద్ధ పరిస్థితుల కారణంగా ఏర్పడుతున్న ఎల్పీజీ కొరత నేపథ్యంలో ఈ గ్యాసిఫయర్ మంచి ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో ఇది మరింత ఉపయోగకరంగా మారి ప్రజలకు ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కె.ఎస్. రత్నం, కంజర్ల ప్రకాష్, సన్ వెల్లి ప్రభాకర్ రెడ్డి, శాబాద్ కిషన్, శ్రీకాంత్, చంద్రశేఖర్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు మరియు హోటల్ నిర్వాహకులు పాల్గొన్నారు,

# సెల్‌ఫోన్‌లకు దూరంగా... గ్రౌండ్‌కి చేరువగా విద్యార్థులు

**- ప్రొఫెసర్ డాక్టర్ వెంకట కృష్ణారెడ్డి**











**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 29(ప్రజా జ్యోతి):** విద్యార్థులు సెల్‌ఫోన్లలో మునిగిపోకుండా ఆట స్థలాల్లో గడపేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రొఫెసర్ డాక్టర్ వెంకట కృష్ణారెడ్డి సూచించారు. వికారాబాద్ పట్టణంలోని బచ్పన్ పాఠశాల 9వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పిల్లల అలవాట్లకు తల్లిదండ్రులే ఆదర్శమని పేర్కొన్నారు. పిల్లల ముందే తల్లిదండ్రులు ఎక్కువగా మొబైల్ ఫోన్లు ఉపయోగిస్తే, వారు కూడా అదే అలవాటు అలవరచుకుంటారని ఆయన అన్నారు. అందుకే పుస్తక పఠనం, వార్తాపత్రికల ద్వారా జ్ఞానం పొందే విధంగా పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. ఏదైనా విషయం తెలుసుకోవడానికి వెంటనే గూగుల్‌ను ఆశ్రయించడం కాకుండా, స్వయంగా చదవడం, డిక్షనరీలను ఉపయోగించడం వంటి మంచి అలవాట్లు పెంపొందించాలన్నారు. ప్రతిరోజూ తల్లిదండ్రులు కనీసం 20-30 నిమిషాలు పిల్లలతో గడిపి, ఒత్తిడి లేకుండా చదివిస్తే వారు మెరుగైన నైపుణ్యాలను సంపాదిస్తారని తెలిపారు. చిన్నారులతో కార్యక్రమాలు నిర్వహించడం అంత సులభం కాదని, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాజ్యలక్ష్మి, ప్రిన్సిపల్ శ్వేతా ప్రశాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో గ్రామాన్ని కొత్త రూపం తీసుకురావాలి

**-గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలి**
**-సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ గొల్ల సంగీత**
**ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి**



**బషీరాబాద్ మార్చి 29 ప్రజా జ్యోతి** ప్రజల సహకారంతో గ్రామాన్ని కొత్త రూపం తీసుకురావాలని, గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేద్దామని గ్రామ సర్పంచ్ గొల్ల సంగీత అన్నారు. బషీరాబాద్ మండలం కంసాన్ ల్లి (బుర్జు) గ్రామంలో ఆదివారం రోజు ఎనర్జీ స్ 5 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంలో సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామానికి ఎనర్జీఎస్ ద్వారా ఐదు లక్షల నిధులు మంజూరు చేసినందుకు తాండూర్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. సర్పంచ్ గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకారంతోనే సాధ్యమని అన్నారు. మన గ్రామం మన బాధ్యతాన్ని భావనతో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని గ్రామానికి శుభ్రంగా అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లేందుకు కలిసి పనిచేయాలని సూచించారు. గ్రామంలో దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తూ అన్ని వసతులను మెరుగుపరచడానికి కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే ద్వారా ఇంకా గ్రామానికి నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందు ఉంచుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ తూల్జప్ప లక్ష్మి చాకలి బాలరాజ్ ,గ్రామ పెద్దలు ఎల్లప్ప రవి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ మైసమ్మ ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు

**- పాల్గొన్న డాక్టర్ మెతుకు ఆనంద్**



**వికారాబాద్ మార్చి 29(ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో గల మైసమ్మ ఆలయంలో ఆదివారం ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ అర్ జగదీశ్వరీ మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులతో కలిసి వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో దుర్గం చెరువులో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**మోమిన్ పేట్. మార్చి 29 ప్రజా జ్యోతి )** దుర్గం చెరువు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నే శంకర్ యాదవ్. సరపంచుల సంఘం అధ్యక్షుడు. సురేందర్ ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామ అభివృద్ధికి దోహదపడే ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లాల్, శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశం, పార్టీ అధ్యక్షుడు రమేష్ పటేల్, వేమరెడ్డి సత్యనారాయణ గౌడ్, ఎల్. కృష్ణ (ఎస్సి అధ్యక్షుడు)తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయం కల్పించడమే లక్ష్యమని వారు పేర్కొన్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

**అనుమతులు లేకుండా ఇసుక ట్రాక్టర్ నడుపుతే కఠిన చర్యలు తీసుకుంటాం : ఎస్ఐ శ్రీశైలం యాదవ్**



**బషీరాబాద్ మార్చి 29 ప్రజా జ్యోతి** ఎటువంటి అనుమతులు లేకుండా అక్ర మంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను ఆదివారం రోజు పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బషీ రాబాద్ మండలంలో ఎక్మాయి, మైల్వార్ గ్రామ నుండి అక్రమంగా ఇసుక తరలి స్తున్నారని సమాచారంతో పోలీసులు దాడి చేశారు. మూడు ట్రాక్టర్లతో ఇసుక తరలి స్తుండగా అదుపులోకి తీసుకున్నారు. శ్యానప్ప, తుల్జప్ప, బస్వరాజ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపారు. ఎవ్వరైనా సరే ఇసుక్‌ను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## గురుకుల సీట్ సాధించిన శివానికి ఘనంగా సన్మానం ఉప సర్పంచ్ సతీష్ కుమార్



**బషీరాబాద్ మార్చి 29ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం జలాల్ పూర్ యుపిఎస్ పాఠశాల చెందిన శివాని తెలంగాణ గురుకుల పాఠశాల పరీక్ష ఫలితాల్లో 5వ తరగతి సీటు సాధించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ ఉప సర్పంచ్,(బషీరాబాద్ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్) సతీష్ కుమార్ శివానికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో ఉప సర్పంచ్ మాట్లాడుతూ మా మారుమూల గ్రామంలోగురుకుల ఐదవ తరగతి సీటు సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మట్టిలో మాణిక్యాలు ఏ పుట్టలో ఏముంటుందో తెలియదు కాబట్టి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రుల గురువుల, గ్రామం పేరు నిలబెట్టాలని సూచించారు. శివాని లాగా మన గ్రామం నుండి శివాని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ,శివప్ప, బిచ్చప్ప, వెంకటప్ప, శివప్ప, గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.